# కొలపు కథ




కె. మోహనరావు

''పాపం! నువ్వు చస్తే ఎలా బ్రతుకుతావో తెలియదు. ఉత్తవాజమ్మవు. హ్యూమర్ లెస్ బుల్. హ్యూమర్ నీదగ్గిర చూపిస్తే దున్నపోతు మీద వర్షం కురిసినట్లు. సరే, చెబుతాను విను. కాని చెప్పేముందు చిన్న సూచన. ఇది సీక్రెట్ స్టోరీ. ఎవరితోనన్నా చెప్పావంటే తల పగిలి చస్తావు...''

''ఒరేయ్, శంకర్.'' తలుపు దబ దబా బాదిన చప్పుడు.

శంకర్ ఒకసారి క్రీగంట చూసి, తరవాత గడియారం వంక చూశాడు. పన్నెండు అయింది. తిరిగి పుస్తకాల మీదికి దృష్టి సారించాడు.

''ఒరేయ్, శంకర్.'' మళ్లీ తలుపు దడ దడా! ఈసారి తలుపు ఊడి పడినంత శబ్దం అయింది.

శంకర్ ఆనందించాడు. 'ఏడవనియ్, పిట్టవెధవను. సరిగ్గా ఇదే తంతు ప్రతి రోజూ. దమ్మిడీ పని లేదు, తీరికా లేదు. చేసేది విశాచరుడి ఉద్యోగం. ఏ చిన్నదాన్నో ఇంటి దగ్గిర భద్రంగా చేర్చి వచ్చి ఉంటాడు. వెధవ, వీడికి శాస్తి చెయ్యాలి!'

ఇవాళ ఓ ఆసామీ తన కాలరు పట్టుకున్నాడు. ఏమిటంటే ''నువ్వు రామారావివి కదూ'' అన్నాడు.

''లేదు. నా పేరు శంకర్'' అన్నాడు శంకర్.

''అదేలే! నువ్వు వాడిలా స్ట్రీట్ సైడ్ రోమియో అనుకుంటూ'' అని గద్దించాడు.

(తరువాయి 38 వ పేజీలో)

( ౩౬ వ పేజీ తరువాయి)

"నేను ఏం చేశాను?" అన్నాడు శంకర్ వలువైపులా చూసి.

"ఏం చెయ్యక్కర్లేదు. ఆ గాడి దకు చెప్పు – చర్మం ఒలిచేస్తాను, మా అమ్మాయి జోలికి వస్తేనంటే" అని గుద్దు రిమాడు.

"ఎవరండీ మీ అమ్మాయి?"

అసా.ు కాలరు పట్టి బిగించి, "ఎవరా, బ్లడీ ఫూల్! అమ్మాత్రం తెలియదూ? నక్క వినయం నువ్వూను" అని శివతాండవం చేశాడు.

"మీరు మర్యాదస్థు లనుకుం టాను, కొంచెం కాలరు వదలండి. పెద్దవారు, మీ కాలరు నేను పట్టు కుంటే బావుండదు."

"గుండె నిబ్బరం, పట్టుకో చూస్తాను. చలుగురితో అన్పిస్తాను."

శంకర్ గుండె నీరుకారింది. ప్రజ అప్పుడే గుమిగూడుతున్నారు. అను ఏదన్నా వినిపించుకునే ముందు వాలుగు బాది అప్పుడు అడుగుతారు. వెంటనే ఆలోచన తట్టింది.

"అంటే, మా మేనత్త కూతురు విమల్ని ఏమన్నావురా? పంతొ్ళ్ల వచ్చాయి. సిగ్గు లేదూ?" గర్జించాడు శంకర్.

అసామి క్షణం దిగ్భ్రమ చెంది, వెంటనే శంకర్ కాలరు వదలటమే కాకుండా, కాలరు సరిచేసి, అక్కడ గుమిగూడబోతున్న ప్రజను చూసి, శంకర్ని వాటేసుకున్నాడు.

"ఓర్నీ! ఎంత పెద్దవాడవయ్యా వురా! వేలెడంత ఉండేవాడివి. పద, పద, ఇంటికి వెళ్దాం" అని శంకర్ని లాక్కుంటూ ఎదురుగా ఉన్న పద్మా విలాస్లో దూరాడు.

అసామి కుర్చీలో కూలబడి, ముఖం తుడుచుకొని, సర్వర్ తెచ్చిన మంచి నీళ్ళు గడగడా త్రాగి, "రెండు ఐస్ క్రీమ్" అని అరిచాడు.

శంకర్ అసామీ ఎదురుగా కూర్చుని, "మీరు అలా ప్రవర్తించటం నాకు నచ్చలేదు" అన్నాడు.

అసామీ పళ్ళు పటపట కొరక బోయి, తమాయించుకొని, "మా అమ్మాయి వెంటపడి, పైగా అవా కులూ చెవాకులూ, నీలుగుడూ ఇంకా తగ్గలేదు" అన్నాడు హుంకారంతో.

శంకర్ దిస్పున లేచాడు.

అసామి శంకర్ చెయ్యి పట్టుకొని కూర్చోపెట్టాడు.

"ఇదిగో, ఇంత కోపం పనికిరాదు" అన్నాడు మళ్ళీ నలువైపులా చూస్తూ అసామీ.

"ఇంతకీ మీరు ఎందుకు అంత గాభరాపడుతూంట. మీ 'బిడ్డ' వెంట నేను పడలేదు అని చెబు తున్నానుగా."

అసామీ ముఖం ఆశ్చర్యంతో ఆలు ముకు పోయింది. "బిడ్డ ఎవరు?" అన్నాడు.

"మీ అమ్మాయి" అన్నాడు శంకర్, మీకు తెలియదా అన్నట్లు.

"బ్లడీ ఫూల్! మా అమ్మాయిని 'బిడ్డ' అంటావా?"

"సార్లాన్! నేను అనటంకాదండి. మొత్తం కాలేజీ అంతా అంటుంది. చెడవలకు ఒక్కోసారి పేర్లు పెట్టటం చాతకాదు. హాయిగా 'లడ్డు' అంటే బావుండేది."

"నీవు దారికి ఇంకా రాలేదన్న మాట." అసామి పిడికిలి బిగించాడు.

శంకర్ ఒకసారి నవ్వాడు."చూడండి, దారికి రావలసింది నేను కాదు మీరు. ఎందుకంటే నేను దారి తప్పలేదు కనక. మీ అమ్మాయి విషయం నాకు ఏమీ తెలియదు. మీ పేరు మీరే తెలుసుకుంటున్నారు. నాకు ప్రస్తుతం కావలసింది చదువు. అదే నా ధ్యేయం."

అసామి ఒకసారి పింతను చూసి పట్ను చూసి, "ఆహా, నువ్వు చదువు తావు కూడానా?" అన్నాడు.

"అవునండి. కాలేజీలో ఫస్టు వస్తాంటే, మీ అమ్మాయి అంత ప్రయిజ్ లిచ్చారు."

అసామి కాస్త మెత్తబడి, "మరి నీ స్నేహితుడికి అదేం జబ్బు" అన్నాడు.

"వాడు నా స్నేహితు డయినంత మాత్రాన కాలరు పట్టుకొమ్మని ఎవరు చెప్పారు? రామంగాడి పాలి వేరు. మీరు బాధపడవలసిన అవసరం లేదు. దమ్మిడీ ఖర్చు కాకుండా మీ అమ్మాయికి బాడీగార్డు పనిచేస్తున్నాడు. మీ అమ్మాయి మీద ఈగ వాలదు. ఇక వాడి విషయం. అది కొత్త మోజు. ఒక్కోసారి వాడి లిస్టులో అరడజను మంది ఉంటారు. ఆ లిస్టు ప్రతి నెల మారుతూంటుంది."

"ఓరి పిడి దుంపతెగ! అవర కృష్ణ్ణ డనుకుంటున్నా డను కుంటా! కాలు విరగ్గొడతానని చెప్పు, చవటపిల్లగాడికి. చదువు సంధ్య ఏం లేదనుకుంటా!"

"పరిపూర్ణత వచ్చేసిందని వాడి అనుమానం. ఇక చదవవలసింది లేదుట. లక్షాధికారి కొడుకు. ఆ బాధ లేదు లెండి."

అసామీ ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాడు. "అరే, ఆ సంగతి నాకు తెలియదే. ఏదీ వివరాలు చెప్పండి" అన్నాడు, మంచినీళ్ళ గ్లాసు అడ్డు తొలగించి బల్లమీద ముందుకు వంగి.

సర్వర్ రెండు ఐస్ క్రీములు ముందు పెట్టాడు.

శంకర్ సీటులోంచి లేచాడు, "వస్తా నండి" అంటూ.

"ఐస్ క్రీమ్ ..."

"అక్కర్లేదు" అని బయటకు నడిచాడు శంకర్.

ఈ ఘటన ఉదయం సరిగా పదిన్నర గంటల కయింది. అప్పటి నుండి శంకర్కి అగ్ని రగులుతోంది.

తలుపు మళ్ళీ పెళ, పెళా... శబ్దం చేసింది. ఆ శబ్దంతోపా... తలుపు తెరుచుకోవటం... ఆ ఉత్సా... రామం వెళ్ళి ఎదురుగా ఉన్న బల్లను, దానిమీద ఉన్న న్యూస్ పేపరు కా... లించుకొని కుప్పలా కూలబడ్డాడు.

శంకర్ చదువుకుంటూనే ఉన్నాడు. రామం ఒళ్ళు భగభగా మండింది.

"ఒరేయ్, కింకర్." రామం అని వాడు గుండెలు బాదుకుంటూ.

". . . . . ."

"బ్లడీ ఫూల్, గొంతు చించు కుంటుంటే, తలుపు తియ్యలేవూ? ఇడి యట్" అని అరిచాడు.

శంకర్ ఈసారి రామం వంక చూశాడు. ఆ చూపు ఏదో తెలియ చేసింది. ఆ చూపు డేంజర్ సిగ్నల్ లాంటిది. రామం నవ్వటానికి ప్రయ త్నించాడు. పెదవులు ఓడ్చించాయి. శంకర్ చదువులో పడిపోయాడు.

రామం విట్ఫార్పి బట్టలు తియ్య



ప్రారంభించాడు. టేబిల్ మీద రజని ఫోటో కనిపించలేదు. అది కళాఖండం; రాముం ప్రాణం.

రాముం గబగబా శంకర్ దగ్గిరికి వెళ్లి, "ఒరేయ్, నా కళాఖండం ఏదీ?" అన్నాడు.

"కళాగండం ఏమిటి?"

"ఓరి, చచ్చుపీనుగా, ప్రేమికుల భాష ఉచ్చరించటం కూడా రాదన్న మాట. వెధవది పుస్తకాలు నూర మంటే నూరతావు. రజని ఫోటోరా, వక్టీ. అర్థం అయిందా."

శంకర్ టేబిల్ కింద చూపించాడు. రజని ఫోటో ప్రేమ ముక్కలయి ఉంది. రాముం జీవిత సర్వస్వం పోయి నట్టు చూశాడు శంకర్ వంక. శంకర్ కిటికీ వైపు చూపించాడు. అక్కడ ఉన్న సావిత్రి ఫోటో ముప్ఫయిఆరు ముక్కలయి ఉంది.

ఆ తరవాత రాముం చూడవలసిన వోట్లన్నీ చూశాడు యాంత్రికంగా. రాముం ప్రేమరాజ్యం కూలిపోయింది. ఎదురుగా శంకర్ లంకేశ్వరుడిలా కని పించాడు.

రాముం పిడికిలి బిగించి శంకర్ పైకి లంఘించాడు. ఆ సమయం కోసం ఎదురుచూస్తున్న శంకర్ చెయ్యి తెళ్లమంది రాముం చెంపమీద.

రాముం కుప్పలా కూలబడ్డాడు. "హారి, చచ్చుపీనుగా! రజని హీల్ చెప్పు కంటే గట్టిగా కొట్టావు" అన్నాడు చెంపన చెయ్యి వేసుకొని. శంకర్ రాముం కాలరు పట్టుకొని లేవదీశాడు.

"ఒరేయ్, కాలరు వదులు. నువ్వు చాచిపెట్టి మా బాబాయిగారి దవడ అనుకొని కొట్టినా ఊరుకున్నాను. కాలరు పట్టుకుంటే ఊరుకునేది లేదు. వదులు. నాకు ఈ షర్టుమీద చాలా సెంటిమెంటల్ అటాచ్‌మెంట్ ఉంది" అన్నాడు రాముం.

"ఏ చిన్నది అయినా ..."

"ఛ, ఛ. నీ మీద ఒట్టు. ఇది అలాంటిది కాదు. థ్రిల్లర్ స్టోరీ అనుకో. కాలరు వదులు, చెబుతానుగా" అన్నాడు లాలనగా.

"ఆహా, ముందు చెప్పు. ఇది టెరిలిన్ షర్టుగా, ముడతలు పడవులే."

"ఒరేయ్, నీకు భగవంతుడు అంటోతు తలకాయ తగిలించాడు. పైన్‌పప్ లేదు. బ్రూట్. నువ్వు వదిలితేగాని చెప్పను" అన్నాడు రాముం.

శంకర్ వదిలేశాడు. రాముం కుర్చీలో కూలబడి కాలుమీద కాలు వేసుకొని, "చెప్పేటంటావు" అన్నాడు, క్లైమాక్సు తయారుచేస్తూ.

శంకర్ తల ఊపాడు.

"అది ఫిబ్రవరి ఎనిమిదవ తారీఖు. ఉదయం ఆరు గంటలకు చల్లగాలి వీస్తూండగా ..."

"మా తాత దుడ్డుకర్ర పుచ్చు కొని నీ వెంట పడ్డాడు" అన్నాడు, శంకర్ వెటకారంగా. తిరిగి "బోడి కథలు అల్లకపోతే తిన్నగా ఏడవ కూడదూ" అన్నాడు విసుగ్గా.

"పాపం, నువ్వు చస్తే ఎలా బ్రతుకుతావో తెలియదు. ఉత్తి నాజమ్మవు. హ్యూమర్‌లెస్ బుల్. హ్యూమర్ నీ దగ్గిర చూపిస్తే దున్నపోతుమీద వర్షం కురిసినట్టే. సరే, చెబుతాను, విను. కాని చెప్పే ముందు చిన్న సూచన. ఇది సీక్రెట్ స్టోరీ. ఎవరితోనన్నా చెప్పావంటే తల పగిలి చస్తావు. కిందటి సెలవుల్లో పాలెం వెళ్లానా, అక్కడ ఒక అప్సరస తారసిల్లింది. నా హృదయం లయ తప్పింది. కథల్లో లాగే అక్కడ విలన్ తయారయ్యాడు, బండమీసాలూ వాడూను. ఏమి చేశా ననుకున్నావు?"

"దేహశుద్ధి చేసి ఉంటాడు" అన్నాడు శంకర్ ఆశగా.

"లేదు. షర్టు, పాంటు లాక్కు న్నాడు."

శంకర్ పక పకా నవ్వేశాడు.

"నీ పాంటు కాకపోతే నవ్వుగానే ఉంటుంది" అన్నాడు రాముం దీనంగా.

శంకర్ నవ్వు ఆపుకుంటూ, "ఆ అమ్మాయి ఉందే, ఆ అమ్మాయి ఏమంది?" ఆత్రంగా అడిగాడు శంకర్.


"కిసుక్కున నవ్వింది."

"నువ్వేం చేశావు?"

"మిల్ఖా సింగులా పరిగెత్తాను జనా ర్దనంగాడి దగ్గిరికి. వాడు ఉత్తి మీన్ ఫెలో. పాపి, ఏదో ఆపదలో ఉన్నానని సానుభూతి కూడా లేదు. పాత పాంటు, పాత చొక్కా నా మొఖాన్ని కొట్టి తెల్లవారుఝామున బండిఎక్కమన్నాడు చలిలో. తెల్లవారుఝామున వాడి టెరి లిన్ పాంటు, టెరిలిన్ షర్టు వేసు కొని మగతనిద్రలో ఉన్న వాడికి టా టా కొట్టేశాను. తరవాత ఉత్తరం వ్రాశానులే, 'బ్రదర్, చీకట్లో ఏం బట్టలు వేసుకుందీ తెలియలేదు' అని."

శంకర్ ఒక్కసారి తన హేంగర్లకు వేలాడుతున్న బట్టల వంక చూశాడు.

"నువ్వేం భయపడకు. నీ టేస్టు వేరు. అవి వేసుకుంటే గాడిదలుకూడా చూడవు... డాంకీ ప్రూఫ్! అప్పట్నుంచి, నా ఉత్సాహం అంతా చంపివేశావు. ఇవాళ మనోరమ సిక్సరుకు వచ్చింది. డార్లింగ్, గురూ. నేనంటే అంత



అంతా గొంతే ఫోటో - వి. రామసుబ్బారెడ్డి (హైదరాబాదు-28)

సిగ్గు ఎందుకో అర్థం కాదు. ప్రతి రోజు వెనక బెంచీలో ఉండనే ఉంటా నుగా, నన్ను చూసినప్పుడల్లా చూపు కిందికి పోతుంది" అన్నాడు రాముం.

"అది క్రిటికల్ పాయింటురా, పిచ్చివెధవా" అన్నాడు శంకర్.

"అంటే?"

"కిందికి ఎందుకు చూస్తుందంటే, ఏ చెప్పుతో కొట్టాలా అనే సంశయంలో ఉందన్న మాట."

రాముం ముఖంమీద విరాళ తాండ వించింది. తరవాత, "నీకు ఇమాజి నేషన్ లేదు. యు ఆర్ ఎ బుల్" అన్నాడు.

"ఇవాళ జిడ్డు నాన్న నా కాలరు పట్టుకున్నాడు" అన్నాడు శంకర్.

రాముం ఒక్కసారి నోరు తెరిచాడు. "ఓర్నీ, నువ్వుకూడా రసికుడవయ్యా వన్న మాట. ఏదీ, ఒక షేక్‌హాండ్ పారెయ్యి."

శంకర్ చెయ్యి వెనక్కి లాక్కుని, "ఇడియట్! నువ్వనుకుని నా కాలరు పట్టుకున్నాడు" అన్నాడు.

"నువ్వే నన్నావు?" రాముం ఆత్రంగా అడిగాడు.

"రాముం వేరేవాడు. గాడిదలా ఉంటాడు...పెద్ద చెవులు, తెల్ల ముఖం, కుక్క బొచ్చు అని చెప్పాను."

రాముం అదేం పట్టించుకోలేదు. ఆలోచనల్లో పడిపోయాడు. తరవాత, "నువ్వు ఫూల్‌విరా. ఎట్లాగూ నీ కాలరు పట్టుకున్నాడు కదా, తప్పయి పోయిందంటే పోలె. మళ్లా రాముం పేరని ఎందుకు ఏడిశావు? వాడు నా కాలరు రేపు పట్టుకోడూ? నీ బాబాయి కాలరులా దానం చేస్తున్నావు. వెధవది బ్రదర్లీ ఫీలింగ్ లేదు. ఆ తరవాత ఏం అఘోరించాడు?" అన్నాడు.

"నీ ఎముకల్ని పుటుక్కుని విరిచి తరవాత కారంలో దొర్లిస్తాడట. నేను రేపు రూమ్ ఖాళీ చేస్తున్నాను."

రాముం మాట్లాడలేదు. కాస్సేపు నిశ్శబ్దంగా నెమరు వేసి తరవాత, "సరే, సామాను సర్దు. తెల్లవారకముందే వెళ్లిపోదాం" అన్నాడు.

"ఇప్పుడెక్కడికిరా వెళ్లేది? నేను."

"ఒరేయ్, నన్ను నట్టేట్లో పారేసి పోతావా? నిన్ను 'బుల్' అన్నానని బాధ పడకు. నేను ఎన్నిసార్లన్నా నువ్వు ఫారిన్ బుల్‌విరా. ఫారిన్ సైలెంట్! నిన్ను చూసుకునే కదా నేను కాలరు ఎత్తుకు తిరుగుతున్నాను" అన్నాడు రాముం.

శంకర్ దీనంగా చూశాడు. ★